JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 29-10-2025
Medchal - Malkajgiri । Wednesday 29-10-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 152 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 152 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




# తీరం దాటనున్న తుఫాను

**జయభేరి, విశాఖపట్టణం, అక్టోబరు 28:**

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తుపాన్ తీవ్రరూపం దాల్చుతోంది. నిన్న తీవ్ర వాయుగుండం తుపానుగా మారగా, మంగళవారం ఉదయం తీవ్ర తుపానుగా బలపడుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మొంథా తుపాన్ గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో కదిలింది. ప్రస్తుతానికి మచిలీపట్నంకి 230 కి.మీ, కాకినాడకి 310 కి.మీ, విశాఖపట్నంకి 370 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని APSDMA పేర్కొంది. మొంథా తుపాను మంగళవారం రాత్రి మచిలీపట్నం కాకినాడ మధ్య తీరం దాటే అవకాశంఉంది. దీని ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురవనున్నాయి. తీరం వెంబడి గంటకు 90110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, నెల్లూరు, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 95 ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు రికార్డు అయ్యాయి. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని, అత్యవసరమైతేనే ఇండ్ల నుంచి నేడు బయటకు రావాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మొంథా తుపాను

...మిగతాది 2 లో

## బాధితులకు అక్షయ పాత్ర ఆహారం పంపిణీ

- పునరావాస కేంద్రాలకు అన్న క్యాంటీన్ ద్వార ఆహారం పంపిణీ



**- జయభేరి, అమరావతి:**

సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు మంగళగిరి హారే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, అన్నా కాంటీన్ ద్వారా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఆహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని, హారే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆంధ్ర రీజియన్ ఉపాధ్యక్షులు విలాస దాస తెలిపారు. మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు అక్షయ పాత్ర అవరణలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రాలు కృష్ణా, ఎన్టిఆర్, గుంటూరు, బాపట్ల, పళ్నాడు, ఏలూరు, కోనసీమ జిల్లాల్లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ ఆహార సేవా కార్యక్రమాలు ప్రభుత్వము చేపట్టిన ముందస్తు చర్యలు (మంథా)లో భాగంగా తుఫాన్ ప్రభావం ఎదురయ్యే అవకాశం నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ప్రజలకు సమయానికి పోషకమైన ఆహారం పంపిణీ ప్రారంభించటం జరిగింది అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆహార పంపిణీ కార్యక్రమాలను మరింత విస్తరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



## తుఫాన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష

**- జయభేరి, అమరావతి:**

ఏపీపై మొంథా తుఫాను ప్రభావంపై ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, వి.అనిత, పి. నారాయణ, సీఎస్ విజయానంద్, వివిధశాఖల అధికారులు హ జరయ్యారు. ప్రస్తుతం తుఫాను తీరానికి దగ్గరగా వస్తోందని.. కోస్తాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ప్రారంభమైందని అధికారులు వివరించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఉందని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో వచ్చిన తుఫానుల నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుఫాను తీరం దాటే కాకినాడ, ఆ పరిసర ప్రాంతాలకు రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశాలు ఇచ్చారు. గాలులు, వర్ష తీవ్రతను ముందుగానే అంచనా వేసి అందుకు తగినట్టుగా జాగ్రత్త వహించాలని సూచనలు ఇచ్చారు. విశాఖ, ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సీఎంకు అధికారులు తెలిపారు. ఇప్పటికే తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని సీఎస్ విజయానంద్ వివరించారు.





## హరీష్ రావును పరామర్శించిన కేసీఆర్

**తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కుటుంబంలో విషాదం నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హరీష్ రావు తండ్రి మృతిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు సంతాపం తెలుపుతున్నారు. హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన్నీరు సత్యనారాయణ పార్థివదేహం సందర్శనార్థం హైదరాబాద్‌లోని వారి స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో ఉంచుతున్నట్లు పార్టీ తెలిపింది. ఈ రోజు మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం..**

**- జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 28 :**

తన బావ తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తన 7వ సోదరి, అక్క లక్ష్మి భర్త.. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తండ్రి,


...మిగతాది 2 లో

# ఎనిమిదో వేతన సంఘానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

- 10 నెలల నిరీక్షణకు తెర

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 28 :**

ఎనిమిదవ వేతన సంఘంపై కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఫోరం జనవరిలోనే ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఇన్ని నెలలుగా దీన్ని నాన్చుతూ వచ్చిన కేంద్రం ఇవాళ ఆమోదించింది.దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం మంగళవారం నాడు ఎనిమిదో వేతన సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. NCGCM (స్టాఫ్ సైడ్) సెక్రటరీ శివ గోపాల్ మిశ్రా మాట్లాడుతూ, ఎనిమిదవ వేతన సంఘాన్ని అమలు చేయడంలో ఆలస్యం కావచ్చు, కాని ఇది జనవరి 1, 2026 నుంచ అమలులోకి వస్తుంది. అంటే, ఆలస్యం జరిగితే, జనవరి 1, 2026 నుంచి సిబ్బందికి బకాయిలు కలిపి చెల్లించవచ్చు.10 మిలియన్లకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు పెద్ద వార్త. కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటుకు అధికారికంగా ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజనా ప్రకాష్ దేశాయ్ కమిషన్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తుండగా, IIM బెంగళూరు ప్రొఫెసర్ పులక్ ఘోష్, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ (MoPNG) కార్యదర్శి పంకజ్ జైన్ సభ్యులుగా నియమితులయ్యారు. కమిషన్ రాబోయే 18 నెలల్లో ప్రభుత్వానికి తన సిఫార్సులను సమర్పిస్తుంది, ఆ తర్వాత 2027 నుంచి జీతం, పెన్షన్ పెంపుదల అమలు చేయవచ్చు. ఎనిమిదో వేతన సంఘం కోసం నిబంధనలను ఆమోదించినట్లు క్యాబినెట్ సమావేశం తర్వాత విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో పేర్కొంది. వేతన సంఘంలో చైర్మన్, సభ్యుడు (పార్ట్‌టైమ్), సభ్య కార్యదర్శి ఉంటారు. వేతన సంఘం ఏర్పడినప్పటి నుంచి పద్దెనిమిది



...మిగతాది 2 లో

# ట్రంప్ కు పుతిన్ షాక్

- ఫ్లుటోనియం ఒప్పందం రద్దు

**జయభేరి, న్యూయార్క్, అక్టోబరు 28 :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ రద్దు చేసుకున్నారు. దీనికి సంబంధించిన చట్టంపై తాజాగా పుతిన్ సంతకం చేశారు. ఈ పరిణామం మళ్లీ అణు ఉద్రిక్తతలకు దారితీస్తుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.2000 సంవత్సరంలో అమెరికా, రష్యాల మధ్య ప్లుటోనియం నిర్వహణపై ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2010లో ఈ ఒప్పందాన్ని సవరించారు. దీని ప్రకారం.. రష్యా తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి వాడకూడదు. ఈ నిల్వలను పౌర అణు విద్యుత్ తయారీ కోసం వినియోగించుకోవాలని ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. దీంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారీని అడ్డుకున్నట్లు అప్పట్లో అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒబామా హయాంలో 2016 సంవత్సరం అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు.





# బండి సీరియస్

- హెచ్ఎం, సిబ్బంది పాత్రపై విచారణ కొనసాగుతోంది
- ఘటనపై కరీంనగర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ సీరియస్
- పిల్లల భవిష్యత్తుతో ముడి పడి ఉన్న సమస్య
- ఆందోళనలో ఉన్న తల్లిదండ్రులకు భరోసా కల్పించాలి
- వంగరలో గురుకుల విద్యార్థి ఆత్మహత్య దారుణం
- బీఆర్ఎస్ పాలన తరహాలోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది
- ఇకనైనా గురుకులాలు, హాస్టళ్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- తెలుగు రాష్ట్రాలపై భారీ వర్షాల నేపథ్యంలో రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధం

**జయభేరి, కరీంనగర్ :**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ యాకుబ్ పాషా లైంగిక వేధింపులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సీరియస్ గా స్పందించాలి. విచారణలో హెచ్ఎం ఇతర సిబ్బంది నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే ఫోక్సో చట్టం కింద క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## హరీష్ ను పరామర్శించిన కేసీఆర్

తన్నీరు సత్యనారాయణ. బావతో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ స్మరించుకుని, వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రార్థించారు.సమాచారం తెలిసిన వెంటనే హరీష్ రావుకు ఫోన్ చేసి పరామర్శించారు. హరీష్ కుటుంబ సభ్యులను కేసీఆర్ ఫోన్లో ఓదార్చి... తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరికాసేపట్లో హరీష్ రావు నివాసానికి వెళ్లి, తన్నీరు సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించనున్నారు. తన సోదరి లక్ష్మిని, హరీష్ రావు కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చనున్నారు.

**సీఎం రేవంత్ సంతాపం**

మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. అయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, హరీశ్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**లోకేష్ సంతాపం**

తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హరీశ్ రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ గారి మృతి బాధాకరం. వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారుహరీశ్ రావు కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ కష్టకాలంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

**జగన్ ఫోన్**

తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ సంతాపం తెలియజేశారు. జగన్... హరీశ్ రావుకు ఫోన్ చేసి పరామర్శించారుసత్యనారాయణ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు. హరీశ్ రావును జగన్ ఫోన్‌లో పరామర్శించారని వైసీపీ తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా తెలిపింది. సత్యనారాయణ మృతి విషయం తెలియగానే జగన్ ఉదయం తన 'ఎక్స్' ఖాతా వేదికగా విచారం వ్యక్తం చేశారు.

తన్నీరు సత్యనారాయణరావు మంగళవారం ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని క్రిన్స్‌విల్లాస్‌లో ప్రజల సందర్శనార్థం ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. మరోవైపు, సత్యనారాయణ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాలను ఆ పార్టీ రద్దు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు.

## తీరం దాటనున్న తుఫాను

ప్రభావంతో మంగళవారం నాడు శ్రీకాకుళం జిల్లా నుండి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయి. భారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోను బయటకు రావొద్దని హెచ్చరించింది. అత్యవసరమైతే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఉత్తర కోస్తాంధ్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.బలమైన ఈదురుగాలులకు చెట్లు కూలిపోతున్నాయి.వర్షం కురిసే సమయంలో పాత భవనాల కింద గానీ, చెట్ల కిందకు వెళ్లి తలదాచుకోవడం ప్రమాదకరమని అధికారులు తెలిపారు.రాత్రికి తీరం దాటనున్న మొంథా తుపాను..నేడు ఏపీలో ఈ జిల్లాల్లో అతిభారీ వర్షాలుజిల్లాల కంట్రోల్ రూమ్ నెంబర్లు.. 1. APSDMA రాష్ట్ర కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101, 2.శ్రీకాకుళం 08942240557, 3. విజయనగరం 08922236947, 4. విశాఖపట్నం 08912590102/100, 5. అనకాపల్లి 089242 22888, 6. కాకినాడ 08842356801, 7. BR అంబేద్కర్ కోనసీమ 08856293104, 8. వెస్ట్ గోదావరి 08816299181, 9. కృష్ణుడు 08672252572, 10. బాపట్ల 08643220226, 11. ప్రకాశం i/c 9849764896, 12.నెల్లూరు 08612331261, 7995576699, 13.తిరుపతి 08772236007. రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (RTGS) కమాండ్ సెంటర్ నుంచి ఏపీ సీఎం చంద్రబాబు.. మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ప్రత్యేక అధికారులతో కలిసి తుఫాను పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, జీరో రిస్క్ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. తీర, లోతట్టు ప్రాంతాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు తరలించారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. మొత్తం 2,707 తుపాను ప్రభావిత గ్రామాలను గుర్తించి, 11 NDRF, 12 SDRF టీమ్స్, ఫైర్ సర్వీసెస్, స్విమ్మర్లు, OBM బోట్లు, లైఫ్ జాకెట్లు పంపించారు. 108/104 అంబులెన్స్ నెట్‌వర్క్, మెడికల్ క్యాంపులు రెడీ చేసి.. ఎమర్జెన్సీ మెడిసిన్స్, బోట్ క్లినిక్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్స్ ను మొబిలైజ్ చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాములు ఇళ్లలోకి వస్తుండడం భయాందోళన కలిగిస్తోంది. తాజాగా విశాఖపట్నంలోని ఆరిలోవ ప్రాంతంలో ఓ భారీ కొండచిలువ స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. ఆరిలోవ పరిధిలోని క్రాంతినగర్‌లో సుమారు 12 అడుగుల పొడవున్న కొండచిలువ ఓ ఇంటి ముందున్న కాలువలో కనిపించడంతో కలకలం రేగింది.వివరాల్లోకి వెళితే, గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి ఈ కొండచిలువ క్రాంతినగర్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఓ ఇంటి ముందున్న మురుగు కాలువలో పామును గమనించిన స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ కొండచిలువను చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే కొందరు యువకులు ధైర్యం చేసి, దానిని సురక్షితంగా పట్టుకున్నారు.ఆ తర్వాత కొండచిలువకు ఎలాంటి హానీ తలపెట్టకుండా, దానిని బంధించి సమీపంలోని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వర్షాకాలంలో పాములు, ఇతర విష కీటకాలు ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## బండి సంజయ్ సీరియస్

జరిగిన ఘటనపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గత 5 రోజుల నుంచి లోతైన విచారణ జరిపి నివేదిక తెప్పించుకున్నారని తెలిపారు. పోక్సో కేసు కావడంతో విషయం బయటకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని బయటకు రానియ్యలేదన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం ఉన్నట్లు తేలడంతో హెచ్ఎంను సస్పెండ్ చేశారన్నారు. లైంగిక వేధింపుల విషయంలో హెచ్ఎం, ఇతర సిబ్బంది పాత్రపైనా విచారణ కొనసాగుతోందన్నారు. ఒకవేళ వారి పాత్ర కూడా ఉన్నట్లు తేలితే వారిపై పోక్సో కేసు నమోదు చేసేందుకు వెనుకాడొద్దని ఇప్పటికే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య దారుణమని, నిర్బంధ విద్య కోసం ఇబ్బంది పెట్టకుండా విద్యార్థుల మానసిక పరిస్థితిని తెలుసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఆనాడు బీఆర్ఎస్ హయాంలోనూ గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకున్నారని నేడు కాంగ్రెస్ హయాంలో అదే పరిస్థితి కనబడుతుందని విమర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో మొంథా తుఫాను ప్రభావంవల్ల తెలుగు రాష్ట్రాలకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలందించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు.

## ఎనిమిదో వేతన సంఘానికి..

నెలల పాటు దాని సిఫార్సులను సమర్పించడానికి సమయం ఇచ్చారు. 8వ వేతన సంఘం అమలులో జాప్యం జరిగే అవకాశం ఉన్నప్పటికీ, అది జనవరి 1, 2026 నుంచి అమలులోకి వస్తుందని NCJCM (స్టాఫ్ సైడ్) కార్యదర్శి శివ్ గోపాల్ మిశ్రా చెబుతున్నారు. దీని అర్థం ఆలస్యం అయితే, జనవరి 1, 2026 నుంచి బకాయిలను జోడించి సిబ్బందికి చెల్లించవచ్చు. గతంలో, ఏడో వేతన సంఘం అమలు చేసినప్పుడు, ఆలస్యం జరిగింది. అన్ని ఉద్యోగులు, పెన్షనర్లకు బకాయిలు చెల్లించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహించే ఫోరమ్ అయిన NCGCM జనవరిలో కేంద్ర ప్రభుత్వానికి ఒక నిబంధనలను సమర్పించింది.దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఇతర అంశాల దృష్ట్యా, ప్రతి 10 సంవత్సరాలకు ఒక కొత్త వేతన సంఘం ఏర్పడుతుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, భత్యాలు, ఇతర ప్రయోజనాలను సవరిస్తున్నారని గమనించాలి. దీని ప్రకారం, ఎనిమిదవ వేతన సంఘం జనవరి 1, 2006 నుంచి అమలులోకి వస్తుంది.కానీ కేంద్ర మంత్రివర్గం నుంచి ఆమోదం పొందడానికి దాదాపు 10 నెలలు పట్టింది. ఈ ఆలస్యం ప్రభుత్వ ఉద్యోగులు, వారి సంఘాలలో అసంతృప్తి స్వరాలకు దారితీసింది.

# మానవత్వమా.. నీ జాడెక్కడ...!?

**మోసపూరితమైన సమాజంలో మానవత్వం ఎక్కడో మూలకు మూలుగుతుంది... నమ్మకానికి కేరాఫ్ అడ్రస్ లేకుండా పోతోంది.. స్వతంత్ర భారతావనిలో మానవత్వం మచ్చుకైనా కనిపించడం లేదని ఓ కవి... తన కలం ద్వారా మనిషి ప్రవర్తనను అక్షర రూపంలో బంధించారు. "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" అంటూ ఓ పాట రాశాడు. కులం మతం పేరుతో రాజకీయం కొత్త రూపం దిద్దుకుంది. కుల సామాజిక రాజకీయాలు రాష్ట్రంలో ఊపందుకుంటున్నాయిఅధికారం కోసం ఆయా కుల సంఘ నేతల కుమ్ములాటలు మొదలవుతున్నాయి.**





✍ కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

✍ జయభేరి, హైదరాబాద్ :

సభ్య సమాజం సిగ్గుపడేలా తలదించుకునేలా మన కళ్ళ చుట్టూ ప్రతిరోజు ఎన్నో ఘోరాలు, నేరాలు జరుగుతున్న, అటువైపు చూసిన పాపాన మనం పోలేము. పైగా సెల్ ఫోన్ తీసి వీడియోలు అప్లోడ్ చేయడానికి ముందుండే యువతను చూస్తే సిగ్గనిపిస్తోంది. మొన్న జరిగిన బస్సు దుర్ఘటనలో ఎక్కువ మంది వీడియో తీసుకుంటూనే ఉన్నారు అన్న దానికి ఇది ఒక పెద్ద ఉదాహరణ... ఎందుకంటే ఆ గొడవలో మనం తల దూర్చితే, కేసులు, కోర్టులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోనన్న భయం. మౌనం మన భాషగా మారిపోతుంది. కళ్ళు ఉండి కూడా చూడలేని కబోధులమైపోతాం. అంటే మానవత్వం అన్న పదం డిక్షనరీలో ఆయా పుస్తకాల్లో చదువుకోవాల్సిందేనా? కాసులుంటే కానివాడైనా మనోడు అయిపోతున్న రోజుల్లో ఉన్నాం... అనే రోజుల్లో మనం ఇప్పుడు ఉన్నామంటే ఒక్కసారి బ్రతుకు మీద భయం పుడుతుంది. అలా ఏం కాదు. ఎక్కడో ఒక చోట మానవత్వం ఉన్న మనుషులు లేకపోలేదు.. అన్నట్టు జీవితాన్ని ఆశతో ముందుకు సాగిస్తూ వెళ్లిపోతూ ఉంటాం...

**పొద్దున లేస్తే చాలు**

ఏ న్యూస్ పేపర్ తిరగేసిన, ఏ న్యూస్ ఛానల్ చూసిన ప్రత్యేకంగా ఏర్పరిచిన కార్యక్రమాలు, ఎన్నో నేరాలు, ఘోరాల వార్తలు మనం నిత్యం చదువుతూనే ఉన్నాం. మొన్నటికి మొన్న తన అమ్మమ్మను తల నరికి అదే కత్తితో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఆ యువకుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ముగ్గురు ఆడపిల్లలు అని ఒక ఆడపిల్లను అమ్మడం చూపిన ఆ తల్లి మిగతా పిల్లలు గుక్క పెట్టి ఏడుస్తున్న ఆ వీడియో ఎంతమందిని కలిసి వేసిందో... ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే పసి పాపను ఓ కామాంధుడైన పూజారి చెరిచాడు అనే దుర్మార్గపు వార్తలు, ఇక ప్రార్థనల పేరుతో నా జీవితాన్ని నాశనం చేశారు అంటూ బాలిక తన ఆత్మ కథను తానే రాసుకున్న సంఘటనలు సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్నాయి... ఇలాంటి ఎన్నో కథనాలు చూస్తున్నప్పుడు, విన్నప్పుడు, ఈ సమాజానికి ఏదో చెప్పాలి అన్న తృష్ణ మనసులో రగిలి వేధిస్తూ ఉంది.. ఈ సమాజానికి ఏం చెప్పాలి ? మానవత్వాన్ని పరిచయం చేయాలా? అన్న సందేహం.? వందల ఏళ్ల నాటి మానవ జీవన విధానంలో కుటుంబ వ్యవస్థ ఏర్పాటు మనిషి సంఘజీవిగా బతకడం నేర్చుకున్నాడు. ఒకరితో ఒకరు సంభాషించుకుంటూ ఒక భాషను నిర్ణయించుకొని ఆ భాషద్వార మనిషి ఉనికిని మానవతా విలువలను తనంతట తానే ఏర్పరుచుకొని బంధాలు అనుబంధాల మధ్య ఆప్యాయతను ప్రేమను అల్లుకున్నాడు.

అడవుల్లో తిరిగిన అడవి జంతువులతో సహవాసం చేసి ఆకులు అలములు తింటూ పండ్లు పలహారాలు భుజిస్తూ జీవనం కొనసాగించారు... ఈనాడు కట్టుకున్న బొమ్మరిల్లు అది ఒక పొదరిల్లు అనే పాటలు కూడా ఆనాటి సినిమాల్లో బాగా ప్రఖ్యాతిగాంచాయి. నాటి రోజుల్లో ఉమ్మడి కుటుంబాల్లో విలువలు, గౌరవ మర్యాదలు చాలా ఎక్కువగా ఉండేవి.

ఇంటికి పెద్దదిక్కు ఉన్నారంటేచాలు, ఆయన ఎదురుపడ్డ ఆయన ఒక్క మాట చెప్పిన, గీత దాటని కుటుంబ సభ్యులు ఎంతటి కష్టం వచ్చినా కుటుంబ సభ్యులందరూ కలిసి ఆ సమస్యను ఎదుర్కొనేవారు. కుటుంబ సభ్యులు ఎంతమంది ఉన్నా సరే ఇంటి పెద్ద చెప్పిన విధంగానే ఆ కుటుంబ పోషణ ఆ కుటుంబ నడవడిక కొనసాగేది... పెళ్లి జరిగిన, పేరంటాలైన, మంచి జరిగిన, చెడు జరిగిన ఆ కుటుంబాల్లో ఆ పెద్దదిక్కు చెప్పిన, దాని ప్రకారంగానే ఆ కార్యక్రమాలు పూర్తి చేసుకునేవి.. నాటి రోజుల్లో ప్రతిదీ డబ్బుతో కొన లేకుండా మాట సహాయంతోటే అవసరాలు కూడా తీరిపోయాయి. అడవి పనికి వ్యవసాయ పనికి ఎంతో మంది ఎదురుచూస్తూ తమ జీవనాన్ని కొనసాగించుకునేవారు. ఉమ్మడి కుటుంబాల్లో ఉన్నప్పుడు అందులో పెరిగిన పిల్లలు కూడా జీవన విలువలు తెలుసుకొని సమాజంలో ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించారు. అలాంటి వాళ్లే చరిత్రలో తమకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఇదంతా మనందరికీ తెలిసిందే... కానీ వీటిని ఎప్పుడు గుర్తుపెట్టుకోము ఎందుకులే అని తీసిపారేస్తాము...

**కానీ కాలం మారింది.**

మనుషులు మారారు. వాతావరణ పరిస్థితులు మారాయి. అతివృష్టి, లేకపోతే అనావృష్టి!? దీంతో ఆరుగాలం పండించిన రైతన్నలు, వర్షాలు లేక ఒకసారి బాధపడితే, పంట చేతికి వచ్చినప్పుడు నోటికాడికి రాకముందే పర్యావరణం ఉగ్రరూపం దాల్చి నోటికాడి బుక్క కింద రాలిపోతుంది. ఒకవైపు మార్కెట్లో ఉన్న ఒడ్లు వర్షానికి తడిసి ప్రభుత్వం కొనలేక అనేక సాకులతో ధర తగ్గించడం వల్ల, రైతులు చేసేదేం లేక నష్టాల ఊబిలో పడిపోయి ఆత్మహత్యలు చేసుకోవడం... ఇదంతా మానవత్వపు లేని ఛాయలు ఉన్న లోకంలో మనం ఉన్నామని గుర్తు చేయడానికి మన చుట్టూ జరిగే వాస్తవ పరిస్థితులు కావా!?

ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అవధులు దాటి నింగికి ఎగబాకుతున్న సమాజంలో, మనుషులే రోబో లుగా మారిపో తున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మనం అభివృద్ధిలో భారతదేశ నాలుగో స్థానం నుంచి మూడో స్థానంలోకి అడుగుపెడుతున్న ఈ సందర్భంలో, మానవ మనుగడ మానవత్వం కొరవడితే, ఏ వైపు దారితీస్తుందనేది ఈనాటి సమాజానికి తెలియాల్సిన అవసరం ఉంది. దయా,జాలి కరుణ, ప్రేమ, బంధాలు, అనుబంధాలు అనే పదాలకు అర్థం లేకుండా పోతున్నయి. ఈ రోజుల్లో సాటి మనిషిని నమ్మాలి అంటే ఆ నమ్మకం మీదనే దెబ్బకొట్టే మనుషుల మధ్య మనం జీవిస్తున్నాం. ఉమ్మడి కుటుంబాలు కాలగర్భంలో కలిసిపోయిన తర్వాత ఎవరికి వారే యమున తీరే అన్నట్టుగా ఆధునిక సాంకేతిక జీవన విధానంలో పల్లె నుంచి బ్రతుకు పట్నానికి వలస వచ్చింది.

ఇంకేముంది ప్రతిదీ కరెన్సీ మయమే.. పొద్దున లేస్తే సాయంత్రం వరకు ఓ మర యంత్రం మాదిరిగానే పని చేయాల్సి వస్తున్నది. ఈ తరుణంలో మనం మానవత్వం గురించి ఆలోచించడం శుద్ధ దండగ అని అనుకునే వాళ్ళు లేకపోలేదు...

కులం, మతం, ప్రాంతం, లింగ బేధాలను చూస్తున్న ఆధునిక సమాజంలో, ఒకవైపు సనాతన ధర్మం మనిషి మనుగడను మెరుగుపరుస్తుందని శాస్త్రాలు బోధిస్తున్నాయని ఒక వర్గం ముందుకు నడుస్తుంటే... ఇంకో వర్గం, సనాతన ధర్మంలో అనేక దురాచారాలు పురుడు పోసుకున్నాయని, అలాంటి దురాచారాలను ప్రేరేపిస్తున్న మనువాద భావజాలాలు ఈనాటి సమాజానికి అక్కరలేదని, మనుషులన్న వారు అందరూ సమానమేనని, ఓవర్గం ముందుకు వస్తుంది. నాటి ప్రాచీన సంగతులను నెమరు వేసుకుంటూ, ఆనాడు జరిగిన అవమానాలను ఆటుపోట్లను ఈనాటి వరకు ఎదుర్కొంటున్న బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు రేఖలు ఇంకెప్పుడు ఆవిర్భవిస్తాయి? కులం పేరుతో మతం పేరుతో హీనంగా ఎంచబడుతున్న ఇలాంటి సమయాల్లో కూడా 75 సంవత్సరాల భారత దేశ రాజ్యాంగ పరిరక్షణలో రాజ్యాంగం వచ్చిన తరువాత కూడా ఇంకా రిజర్వేషన్లు ఎందుకు అనే వాళ్ళు కూడా లేకపోలేదు...!? అందుకే మానవత్వపు చాయలు మనుషుల్లో కనుమరుగవుతున్నాయని చెప్పకనే చెబుతున్నట్టుగా మన జీవన విధానంలో తెలుస్తోంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇంకా కులం మతం అంటూ కొట్టుకుంటూ పోతున్నారు. ఒకవైపు అంతర్జాతీయ రణరంగంలో భారతదేశం మూడు దేశాలతో పోటీపడుతూ యుద్ధం చేస్తూ ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలని ప్రతిన బూని ముందుకు దూసుకు వెళుతున్న ఈ తరుణంలో... మానవత్వాన్ని ప్రదర్శిస్తూ శత్రుదేశం అయిన పాకిస్తాన్ పై ఎన్నోసార్లు క్షమాభిక్షను పెట్టింది మన భారత దేశం. అయినా శత్రుదేశం పాకిస్తాన్ తన వక్ర బుద్ధిని ప్రదర్శిస్తూ, టర్కీ ఇంకో వైపు చైనా సహాయ సహకారాలను తీసుకుని మన మీద దండయాత్ర చేస్తూ వస్తుంది... అయిన ఒకే ఒక్క ప్రేమ, మానవత్వం తో ముందుకు నడిచే మన భారతదేశం, ఈరోజు వరకు శత్రు దేశమైన పాకిస్తాన్ కు అవకాశం కల్పిస్తూ, బుద్ధి మార్చుకోవాలి.. అంటూ హెచ్చరిస్తూనే తనదైన పందాలో పాకిస్తాన్ వక్రబుద్ధిని ఎదుర్కొంటూ బుద్ధి చెబుతోంది. మన దేశం ప్రపంచంలో మూడవ స్థానంలోకి ఎగబాకుతోంది... ఇక నాగరికత సమాజంలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి పట్నంలో జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న ఎంతోమంది అనేక వివక్షలకు గురవుతూనే ఉన్నారు. ఇలాంటి నవీన నాగరిక సమాజంలో మానవత్వం, మంచి ధర్మం, సత్యం అనే పదాలను మనం మన జీవితాల్లో చూడడమే కాకుండా ఇతరుల జీవితాల్లో చూడాలని కాంక్షిస్తూ ప్రతి వారిలో మార్పు తీసుకురావడానికి ప్రతి ఒక్కరు సరైన దారిలో పయనిస్తూ సమాజంలో మానవత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

మనిషన్న ప్రతివారు ఆలోచించాలి. పశువుల ప్రవర్తించకు? అని ఎందుకంటామో తెలియదు, కానీ మనకంటే పశువే వివేకంతో, విజ్ఞానంతో ప్రవర్తిస్తుంది. అంటే నాటి సమాజంలో ఉండే మనుషుల తీరు జీవన విధానం అలా ఉంటే.. నేటి సమాజంలో ఆధునిక నాగరికత జీవన విధానంలో మనిషి పశువుగా మారిపోతున్నారు. అనేక అసాంఘిక కార్యక్రమాలకు కాలు దువ్వుతున్నారు. ఈ దేశం ఏమైపోతే నాకేంటి? నేను, నా కుటుంబం, నా పిల్లలు బాగుండాలనే స్వార్థ బుద్ధి, అణువణువున తనువు నిండా రక్తంలో కలిసిపోయింది..

**నా దగ్గరికి వస్తే నువ్వేమీ తెస్తావు !?**

నీ దగ్గరికి వస్తే నాకేమి ఇస్తావు!? అన్న ధోరణిలోనే ప్రతి మనిషి ఆలోచన విధానం విశ్రంకలాలుగా బుసలు పడుతుంది.. ఈ విధానం మంచిది కాదు. మనిషి అన్న ప్రతివారు ఆలోచనతో, వివేకంతో విజ్ఞానాన్ని సంపాదించుకొని అజ్ఞానాన్ని పారదోలి సాటి మనిషికి సాయం చేస్తే వచ్చే సంతోషాన్ని అందరితో పంచుకోవాలి. కాటికి పోయేటప్పుడు నువ్వు సంపాదించింది అంతా నీతో రాదు అనే సత్యం తెలిసిన మానవత్వంతో మనిషి బ్రతుకును హాయిగా కొనసాగేలా జీవితాన్ని మలుచుకోవాలి. సంఘజీవిగా, కుటుంబ వ్యవస్థలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న మనిషి, నేటి వరకు ఎంతోమంది నవీన ఆధునిక రాజకీయాలలో తనదైన ముద్రను వేసుకొని బహుజనులను ముందుకు నడిపిస్తూ నాయకునిగా ముందుకు పోతున్న రోజుల్లో మనం ఉన్నాము. మంచి చేస్తే మనకు తిరిగి మంచే వస్తుంది... చెడు ఆలోచిస్తే మనకు చెడే ఎదురవుతుంది.. కులాలు మతాలు పెద్ద వాళ్లు చిన్నవాళ్లు అనే ఈ తారతమ్యాలు లేని రోజున మనిషిని మనిషిగా ప్రేమించిన రోజున సమానత్వం ఏర్పాటు అయిన రోజున మానవ మనుగడ సుగమం అవుతుంది. సత్యాన్ని నమ్మి మనిషిగా సాటి మనిషిని ప్రేమిస్తూ మానవత్వాన్ని ప్రదర్శిస్తూ, మంచిగా మన జీవితాన్ని సార్థకం చేసుకుందాం.

# అసలైన సంతోషంఅంటే !?



✍ Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సోలుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

జయభేరి ఆధ్యాత్మిక శీర్షిక

అవసరానికి తోచిన సహాయం చేస్తే అంతకుమించిన ఆనందం ఎక్కడ దొరుకుతుంది...

ఒకఅందమైన, ధనవంతురాలైన మహిళ చాలా ఖరీదైన దుస్తులు ధరించింది. తనకు కావలసినవన్నీ కొనుక్కోగల స్తోమత ఉంది.ఎన్ని ఉన్నా కానీ.. ఆమె సంతోషంగా తృప్తిగా లేదు. ఎందుకు అని ఎంత ఆలోచించినా అర్థం కాలేదామెకు. కౌన్సిలింగ్ తీసుకుందామని వెళ్ళింది. అక్కడికి వెళ్ళినేను ఎందుకు సంతోషంగా లేనో తృప్తికరమైన జీవితం తనకు ఎందుకు లేదో అందుకు ఏమి చేయాలో చెప్పండని ఒక సభ్యుడిని కోరింది. ఆ సభ్యుడు ఆ మహిళను వారి కార్యాలయంలో గదులను శుభ్రం చేసే ఒక మహిళ దగ్గరికి తీసుకుని వెళ్ళాడు. ఈమెకు సంతోషం అంటే ఏంటో మీరు చెప్పండి మీకంటే ఖచ్చితంగా ఆమెకు నేను కూడా చెప్పలేను అని చెప్పి ఆ మహిళను అక్కడ వదిలివెళ్ళిపోయాడు ఆ సభ్యుడు. ఆ గదులు శుభ్రం చేసే మహిళ నాకేం చెపుతుంది.అని అనుకుంటూ ఉండగానే ఆ పనిచేస్తున్న మహిళ నవ్వుకుంటూ వచ్చి ఇలా చెప్పసాగింది.

మీకు సంతోషం అంటే... తృప్తి అంటే చెపుతాను. కాస్త జాగ్రత్తగా వినండి. నేను సాధారణ మహిళను. ఈ కార్యాలయంలో 10 సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. నాలుగు సంవత్సరాల క్రితం నా భర్త అనారోగ్యంతో మరణించాడు. ఆ దెబ్బనుండి కోలుకోకముందే ఒక నెల తిరగకుండానే నా కొడుకు ఆక్సిడెంట్ లో మరణించాడు.వారు తప్ప నాకు మరో దిక్కు లేరు. వారు దూరమైన నాకు బ్రతుకు మీద విరక్తి కలిగి చనిపోవాలని నిర్ణయించుకున్నాను. ఆరోజు నా పనిని ముగించుకుని ఇంటికి బయలుదేరాను.బాగా వర్షం పడుతోంది. ఆ సమయంలో ఒక పిల్లి నా వెనుకనే వానలో తడుస్తూ వస్తోంది. అది మా ఇంటివరకు వచ్చింది. పాపం పిల్లి వానకు తడిచి వణుకుతోంది. దాన్ని ఇంట్లోకి తీసుకుని వచ్చాను. కాసిన్ని పాలు పోశాను. పాలు త్రాగిన పిల్లి నామీద తన విశ్వాసాన్ని చూపిస్తూ నా కాళ్ళకు చుట్టుకుంటూ ఆడుకుంటూ ఉండిపోయింది. సంతోషం అంటే ఏంటో మరచిపోయిన నాకు ఆ పిల్లి నా కాళ్ళచుట్టు తిరుగుతూ ఉండటం చూసి నా మొహంలో చిరునవ్వుతో కూడిన ఆనందం వచ్చింది. అప్పుడు అనిపించింది నాకు. సంతోషం,ఆనందం అన్నవి మనము ఇతరులకు సహాయపడితే వారి మొహంలో కనిపించే అద్భుతమైన చర్య అని .. మన తోటి మనుషులకు మనం మనకు చేతనైన సహాయం చేస్తే వారి మొహంలోని సంతోషమే మనకు తృప్తిని ఇస్తుందని తెలుసుకున్నాను. ఆ రోజునుండి రోజులో ఎవరికో ఒకరికి నా చేతనైన సహాయం చేస్తూ ఆనందంగా తృప్తిగా జీవిస్తున్నాను. మీరు కౌన్సిలింగ్ కు వచ్చారు. నేను మీకు చెప్పేంత గొప్పదాని కాదు. కానీ ఆ ఆఫీసరు నేను సంతోషంగా ఎలా ఉండగలుగుతున్నానో ప్రత్యక్షంగా చూసినవారు. అందుకే మిమ్మల్ని నా దగ్గరకు తీసుకొచ్చారు. మరోలా అనుకోకండి. మనం ఇతరులకు ఇవ్వడమే నిజమైన సంతోషం. అది ఏదైనా కావచ్చు. ఆఖరుకు మీ చిరునవ్వైనా కావచ్చు. మన దగ్గర ఎంత డబ్బైనా ఉండవచ్చు. కానీ ఆ కాగితాలతో కొన్ని సంతోషాలను ఆనందాన్ని కొనలేము. ఇలా ప్రతిరోజూ తనకు తోచిన సహాయాన్ని తన తోటి మనుషులకు అందిస్తూ అందులోనే ఆనందాన్ని వెతుకుని తన జీవితాన్ని సంతోషమయం చేసుకున్న ప్రతి ఒక్కరూ అభినందనీయులే కదా! సంతోషం అంటే నీవు నవ్వుతూ ఉండటం కాదు. నీవల్ల మరొకరి మొహంలో ఆనందం కనపడట సంతోషం అన్నది ఒక పయనం.మీరు సంతోషంగా ఉంటూ ఇతరులనూ సంతోషపరచాలి అంటే ఏదో ఒక చిన్న సహాయం. అవసరమైన వారికి మీ చిన్నసాయం...

సర్వేజనా సుఖీనోభవంతు.

# తెలంగాణ ప్రాజెక్టులపై నివేదికలు తయారు చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్ :



రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులన్నింటిపైనా సమగ్రమైన అధ్యయనం పూర్తి చేసి నివేదికలను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల వారిగా విశ్లేషణలు జరగాలని స్పష్టంగా చెప్పారు. 'కాంప్రహెన్సివ్ డ్యామ్ సేఫ్టీ ఎవల్యూషన్'కు సంబంధించి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఇటీవల రాసిన లేఖపై ముఖ్యమంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన ముఖ్యమంత్రి, అందుకు అనుగుణంగా ప్రాజెక్టుల వారిగా సమగ్రమైన వివరాలతో విశ్లేషణలు జరగాలని, రాష్ట్రంలోని అన్ని డ్యాములపైనా స్టేటస్ రిపోర్టులను తయారు చేయాలని ఆదేశాలిచ్చారు.
సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. బ్యారేజీల మరమ్మత్తులకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు చెప్పారు. ప్రాజెక్టుల వారీగా రూపొందించే పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్ణయించారు. మ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80 టీఎంసీల నీటిని తరలించడానికి వీలుగా ప్రాజెక్టుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాజెక్టుపై సమీక్షలో చర్చించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే విధంగా ఈ ప్రణాళికలు సిద్ధం కావాలని చెప్పారు. ఇందుకు పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేందుకు వీలుగా అంచనాలను తయారు చేయాలని సూచించారు. సుందిళ్లను మరమ్మత్తు చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని కూడా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



## హోటల్‌లో దాడి.. టూరిస్టు గైడ్ మృతి

- సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని హోటల్ N7 ఎలైట్ లో సంఘటన
- 600 రూపాయల కోసం కస్టమర్ పై దాడి చేసిన హోటల్ సిబ్బంది

జయభేరి, హైదరాబాద్ :

రాచకొండ కమిషనరేట్ పరిధిలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కర్మాన్ ఘాట్ మెయిన్ రోడ్ పై ఉన్న హోటల్ N7 ఎలైట్ లో సిబ్బంది టూరిస్ట్ గైడ్ మధ్య జరిగిన గొడవ ప్రాణాంతకంగా మారింది. ఉదయం వచ్చి పోలీసులు ఎంక్వయిరీ చేయడంతో హోటల్ ను మూసివేసిన సిబ్బంది. వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 22వ తేదీన హోటల్ సిబ్బంది మధ్య చిన్నపాటి వివాదం తీవ్రరూపం దాల్చింది. ఆ సమయంలో నలుగురు సిబ్బంది టూరిస్టు గైడ్‌గా పనిచేస్తున్న శంకర్ నాయక్(45) పై దాడి చేశారు. దాడిలో బాధితుడు తీవ్రంగా గాయపడి చెవి నుండి రక్తస్రావం కావడంతో అతన్ని సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించినా, ఐదు రోజుల పాటు చికిత్స పొందిన బాధితుడు చివరకు మృతిచెందాడు. మృతుడు నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం వెల్దండకు చెందిన టూరిస్టు గైడ్, ఆటో డ్రైవర్ శంకర్ నాయక్ అని పోలీసులు తెలిపారు. ఘటనకు కారణం రూ.600 రూపాయల తగాదా అని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న సరూర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడిలో పాల్గొన్న నలుగురు హోటల్ సిబ్బందిని అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరు అంత అస్సాం రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించిన పోలీసులు.

## నవీన్ యాదవ్ సవాల్

- నా మీద కేసులు నిజమైతే రాజకీయాలు వదిలేస్తా
- కేటీఆర్-హరీష్ రావు కూడా సిద్ధమేనా?



జయభేరి, జూబ్లీహిల్స్, అక్టోబర్ 28:

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులపై తీవ్రమైన విమర్శలు చేశారు. "నా మీద పెట్టిన కేసులు నిజమైతే నేను రాజకీయాలు వదిలి హైదరాబాద్ విడిచి వెళ్లిపోతాను. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే కేటీఆర్ గానీ హరీష్ రావు గానీ రాజకీయాల్లో నుంచి తప్పుకోవడానికి సిద్ధమా?" అంటూ సవాల్ విసిరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 2030 తప్పుడు కేసులు పెట్టిందని పేర్కొన్నారు. "నా మీద రౌడీ అని ప్రచారం చేయడం టిఆర్ఎస్ కుట్ర. కానీ న్యాయవ్యవస్థ నాపై నమ్మకం చూపించింది, నన్ను కాపాడింది," అన్నారు.అలాగే, "కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగలబెట్టే ప్రయత్నం చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదైంది. పోలీసులు దానిపై చర్య తీసుకుంటారు," అని తెలిపారు.జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ తెలిపారు. "జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుంది," అని స్పష్టం చేశారు.

# ఎలక్ట్రికల్ విభాగం ప్రజాబాట

జయభేరి, మేడిపల్లి :



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో ఐఐసిటి కాలనీ, వెంకట రమణ కాలనీ ప్రాంతాలలో పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో ఎలక్ట్రికల్ అధికారులు డీఈ లింగమయ్య, ఏఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు, ఎస్.ఎల్.ఐ. లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు. వారితో పాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులులో వోల్టేజ్ సమస్యలను వివరించగా, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అధికారులను కోరారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. కాలనీల్లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తక్షణ చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అన్నారు, వెంటనే డీఈ లింగమయ్య స్పందిస్తూ త్వరలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లకు బడ్జెట్ పెట్టి, రెండు నెలలలోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, అలాగే వినియోగ దారులు అందరు సకాలంలో బకాయిలు చెల్లించి అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్లు, ఏఎల్ఎం లు, జెఎల్ఎంలు, యాసారం నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మనల్ని ఎవడ్రా ఆపేది..!

- నువ్ కొట్టినట్టు చెయ్.. నేను ఏడ్చినట్టు చేస్తా..
- అన్న తీరుగా మున్సిపల్ అధికారుల తీరు
- అసలు సర్కిల్-3 కి ఏమైంది?
- మన్సూరాబాద్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు
- పనులు మళ్ళీ మొదలుపెట్టిన షెడ్ నిర్మాణదారులు



జయభేరి, ఎల్బీనగర్:

కార్పొరేటర్ అండదండలతోటి రెచ్చిపోతున్న షెడ్డు నిర్మాణదారులు.. ఆఫీసర్లను సైతం అటు రావద్దని హుకుం జారి చేస్తున్నారు. కార్పొరేటర్ మాట జవదాటని బల్దియా సర్కిల్ 3 అధికారులు.. నోటీసుల పేరుతోటి కాలయాపన చేస్తున్నారు. ఇదే రోడ్లో గతంలో జేజేరెడ్డి అనే వ్యక్తి షెడ్డు నిర్మాణం చేస్తే కూల్చివేసిన అధికారులు ఇప్పుడు ఎందుకు కూల్చడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు... స్థానిక బిఆర్ఎస్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి షెడ్డు నిర్మాణదారుని దగ్గర 30 లక్షల రూపాయలు తీసుకున్నట్టు బహిరంగంగా ఆరోపణ చేసి పోచమ్మ టెంపుల్ లో ప్రమాణం చేయదాం రా..! అని సవాల్ చేసిన కూడా స్థానిక కార్పొరేటర్ సవాలని స్వీకరించలేదని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి సోమశేఖర్ అంతా కార్పొరేటర్ గారే చూసుకుంటారని ఫిర్యాదుదారులకు చెప్తున్నారు అంట... ఈయన కార్పొరేటర్ మోచేతి నీళ్లు తాగుతున్నారా? అని స్థానిక ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు.
స్థానిక కార్పొరేటర్ ప్రధాన, మెయిన్ స్ట్రీమింగ్ మీడియాలో వార్త రాకుండా చూసుకుంటే చాలు ఎవరు ఏం చేయలేరు అని షెడ్డు నిర్మాణా దారులకు హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది. ఇక ఈ అక్రమ నిర్మాణదారుడికి ఎలాంటి జంకు, భయం, గౌరవం బిడియం లేకుండా నేను ఇంతే అనే రీతిలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నాడు.
అంటే కార్పొరేటర్.. అధికారులకు అడిగింది ఇచ్చుకున్న, ఇక నాకేంటి భయం..? యధేచ్చగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేసుకోవచ్చు! అనే రీతిలో తన పని తాను చేసుకుంటూ అక్రమ షెడ్లు నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నడు.. స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకపోతే పై అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# నూతన సిసి రోడ్ పనులను ప్రారంభం

జయభేరి, గడ్డిఅన్నారం :



గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో ప్రజల సౌకర్యార్థం జీహెచ్ఎంసి నిధులతో రూ.15 లక్షల వ్యయంతో సుమారు 180 మీటర్ల పొడవు కలిగిన నూతన సిమెంట్ కాంక్రీట్ (సిసి) రోడ్ పనులను గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో చాలా కాలంగా రహదారి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల అభ్యర్థన మేరకు ఈ సిసి రోడ్ పనులు మంజూరు చేయించామని తెలిపారు. పనులు నాణ్యత ప్రమాణాలతో సాగాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కాలనీవాసులు తమ వంతు సహకారం అందించాలని, ఇంటి ముందు ఉన్న పాత కాంక్రీట్ లేదా అడ్డంకులను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. గడ్డిఅన్నారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కీ.శే. బద్దం సుభాష్‌రెడ్డి 2003 సంవత్సరంలో గడ్డిఅన్నారం మున్సిపాలిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో శ్రీకృష్ణనగర్ కాలనీలో రూ.5,65,000 వ్యయంతో నూతన సిసి రోడ్ పనులను చేపట్టారని, ఆ అభివృద్ధి మార్గాన్ని తాను కొనసాగిస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పుడు తాను గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్న నేటి రోజున, జీహెచ్ఎంసి నిధులతో రూ.15 లక్షల వ్యయంతో శ్రీకృష్ణనగర్ కాలనీలో నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించడం పట్ల గర్వంగా ఉందన్నారు. ఇది ప్రజల అభ్యర్థనతో పాటు తన కుటుంబం తరతరాలుగా చేస్తున్న ప్రజాసేవా పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి దిశగా పలు మౌలిక సదుపాయాల పనులు చేపట్టినట్లు తెలిపారు. రహదారులు, డ్రైనేజ్, వీధి దీపాలు, పార్కులు, నీటి సరఫరా వంటి అన్ని విభాగాల్లో సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం నాణ్యతతో కూడిన పనులు జరిగేలా తన పర్యవేక్షణ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, గుత్తదారి సురేందర్ రెడ్డి, కాలనీ వాసులు నందు, వెంకటేష్ చారీ, శ్రీకాంత్, జగన్ మోహన్, గోపాల్ మరియు బీజేపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, సతీష్, రఘునందన్, టీంకు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అధైర్య పడవద్దు

- నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి

జయభేరి, కేతపల్లి, అక్టోబర్ 28 :

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారము కేతేపల్లి మండలంలోని భాగ్యనగరం చీకటి గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంలను పరిశీలించిన నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు అధైర్య పడవద్దని అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినట్లయితే అధికారులతో మరియు మిల్లర్స్ తో మాట్లాడి కొనుగోలు చేసే విధంగా ఎమ్మెల్యే ఏర్పాటు చేస్తారని చెప్పడం జరిగినది రైతులు చెప్పిన సమస్యలను అధికారులకు తెలియజేస్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుత్తా మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భయం ముత్తయ్య, పరుశయ్య, సైదులు, మట్టి సల్మాన్, సైదిరెడ్డి, అశోక్, కోట పూర్ణయ్య, కనకయ్య, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా భూధాన్ పోచంపల్లి



జయభేరి, భూదాన్ పోచంపల్లి :

చేనేత ఇక్కత్వస్త్రాల తయారీ ప్రక్రియను తెలుకునేందుకు హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలోని శివ శివాణి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రపంచ చేనేత పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా పోచంపల్లిలోని కళా పునర్వి చేనేత హ్యాండ్లూమ్ యూనిట్ ను సందర్శించి రంగులుఅద్దటం, అక్కడి మగ్గాలను, నూలు పోగు మగ్గంపైకి ఎలా వస్తుంది, చిటికీల తయారీ,చేనేత కార్మికులు చీర తయారీ ఎలా చేస్తున్నారు అనే విషయాలను అక్కడి కార్మికులను, కళా పునర్వి వ్యవస్థాపకులు సాయిని భాస్కర్, సాయిని భరత్ లను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చేనేత కళాకారుల కళాత్మక నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. చేనేత కళాకారుల నైపుణ్యాన్ని చూసి అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. మమత, ఫాకల్టీ జి. వెంకటేష్, టి. గౌతమి, కళా పునర్వి వ్యవస్థాపకులు సాయిని భాస్కర్, సాయిని భరత్ పాల్గొన్నారు.




## కాలనీ పార్క్ కు ఫినిషింగ్ ఏర్పాటు



జయభేరి, హస్తినాపురం :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం హైడ్రా తేవడం వల్ల హస్తినాపురం డివిజన్ పరిధిలో గల హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీలో సుమారు 100 కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం నాడు ప్లాట్లు చేసిన సమయంలో పార్కు కోసం కేటాయిం ఎకరాచిన 1. ఎకరా 27 గుంటల భూమిని భూ యజమానులు మాది అని కోర్టుకు వెళ్లగా అట్టి స్థలాన్ని హైడ్రాధికారులు పరిశీలించి మంగళవారం ఒక ఎకరా 27 గుంటల భూమి చుట్టూ ఫెన్సింగ్ చేస్తున్నట్లు తెలిపారు. స్థలాన్ని కార్పొరేటర్ గారు వెళ్లి పరిశీలించి హర్షంవ్యక్తం చేసినట్లు తెలిపారు. త్వరలో అట్టి స్థలంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా పార్కును నిర్మించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా తేవడం వల్ల ప్రతిపక్ష నాయకులు చేసిన కుట్రలు కుతంత్రాలను బట్టబయలు చేసి ప్రభుత్వ భూములను కాపాడుతున్నట్లు తెలిపారు. 100 కోట్ల రూపాయల విలువగల భూమిని స్వాధీనం చేసుకోవడం ఈ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పార్కు నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కొండల్ రెడ్డి బాలాజీ శ్రీనివాస్ గౌడ్ రామ్ చందర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు దేరంగుల కృష్ణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో భారీ వర్షం..

- తడిసి ముద్దయిన ధాన్యం

జయభేరి, సంగారెడ్డి :

ఆందోల్ మండల్ జోగిపేట మార్కెట్ యార్డులో నిన్న రాత్రి కురిసిన భారీ అకాలవర్షానికి ఆరబెట్టిన రైతన్నల వరి ధాన్యం తడిసి భారీ నష్టం వాటిల్లింది. సమయానికి టాపర్లు అందక భారీగా నష్టపోయామని రైతన్నలు అంటున్నారు. నోటికి వచ్చిన ధాన్యం కాస్త అకాల వర్షానికి నీటి పాలైంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతన్నల కష్టం తెలుసుకొని సరైన మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలన్నారు.

ప్రభాత జయభేరి

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు



**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 28:**

అధికార దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ భాస్కర్ కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీర్ల అయిలయ్యపైన వస్తున్న ఆరోపణలను దృష్టి మళ్ళేందుకే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గత సోమవారం మాజీ మంత్రి హరీశ్ రావుపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన సైదాపురం, మాసాయిపేట గివెన్ పరిధిలోని సర్వే నంబర్ 726లో సుమారు 15 ఎకరాల భూమిని రైతులను మోసం చేసి స్పెక్ట్రా వెంచర్ కు విక్రయించారన్నారు.

సదరు వెంచర్ ను అభివృద్ధి చేస్తామని చెప్పి ఫ్లాట్లు విక్రయించి కస్టమర్లను మోసం చేశాడన్నారు. వెంచర్ లో ఎలాంటి డెవలప్ మెంట్ చేయకుండా ఉండటంతో కస్టమర్లకు ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎమ్మెల్యే చేసిన మోసంతో కష్టమర్లకు ప్లాటు దొరకడం లేదని దీనిపై విచారణ చేపట్టాలని కోరారు. రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో సర్వే నంబర్ 322లో 600 ఎకరాల సీలింగ్ భూమిని ఎలాంటి డాక్యుమెంట్ లేకుండా అక్రమంగా తన పేరున క్రమబద్ధీకరించుకున్నాడని పోలీసుల దృష్టికి ఆయన తీసుకెళ్లారు.

ఇటీవల కాలంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం సుమారు రూ.200 కోట్ల విలువ చేసే 100ఎకరాల భూములను అక్రమార్గంలో సంపాదించాడని తుర్కపల్లికి చెందిన వ్యక్తి ఏసీబీ ఐటీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడని, దీనిపై సమగ్రంగా విచారించాలన్నారు. బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సుమారు 20 ఎకరాల భూమి వివాదం ఉండగా సెటిల్మెంట్ చేసి తీసుకున్నట్లుగా ఆరోపణలు ఉన్న విషయాన్నిఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో ఎలాంటి పరిపాలనా అనుమతులు, గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండానే క్రషర్ నిర్మాణం చేపట్టారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారన్నారు. హైదరాబాద్ లోని ఉప్పల్ చెరువు కట్ట వద్ద ఎకరం భూమి, నాగోల్ లోని రూ.13 కోట్ల భవనం, బంజారాహిల్స్ లోని రూ.13 కోట్ల విల్లాస్ తదితర స్థిరాస్తులు ఎలా కొనుగోలు చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పిఎస్ సిఎస్ చైర్మన్ ఇమ్మడి రామి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్ గౌడ్, తొటకూరి బీరయ్య, ఆరే శ్రీధర్, పేరబోయినసత్యనారాయణ, కొన్యాల నరసింహారెడ్డి, అశోక్, యాకుబ్ భక్త కన్నప,పబ్బాల సాయి పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

○ బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఒగ్గు మల్లేష్

**జయభేరి, యాదగిరిగుట్ట అక్టోబర్ 28:**

పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ విడుదల చేస్తూ ఈనెల 29న తలపెట్టిన యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఒగ్గు మల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం యాదగిరిగుట్టలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా నేటికీ విద్యార్థులకు ఒక్క రూపాయి విడుదల కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రూ.9 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించి ఆ శాఖకు రావాల్సిన నిధులు విడుదల చేయాలని,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఇవ్వాల్సిన బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు కూడా వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు షారాజీ రాజేష్,ఆత్కూరి అయిలయ్య, ఎడపెల్లి కరుణాకర్,వినీత్, గుజ్జ కరుణాకర్, మాసాపేట కరుణాకర్ పాల్గొన్నారు.


## తుఫాను పునరావస కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పంచకర్ల



**జయభేరి, పరవాడ:**

ప్రస్తుత తుఫాను పరిస్థితుల నేపథ్యంలో మంగళవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ముత్యాలమ్మ పాలెం సముద్రతీర ప్రాంతాన్ని మరియు తుఫాను పునరావస కేంద్రాన్ని మండల కూటమి నాయకులు అధికారులతో సందర్శించారు. ఈ సందర్భంగా పునరావస కేంద్రంలో ఉన్న ప్రజలతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు అధికారి యంత్రాంగం సందర్భంగా ఉందని, తుఫాను తీవ్రత ఎక్కువగా ఉందన్న హెచ్చరిక నేపథ్యంలో అవసరమైతే తప్ప ఎవరు బయటకు వెళ్ళద్దని సూచించారు. అలాగే పునరావస కేంద్రంలో ఉన్న ప్రజలకు టిఫిన్ భోజన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే తుఫాను ప్రభావం వలన ఏదైనా ఆస్తి నష్టాలు జరిగితే వాటిని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని. పోలీస్ రెవెన్యూ విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉన్నారని, ఎవరికి ఏ అవసరంఉన్న వారిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, అధికారులతో పాటు సర్పంచ్ చింతకాయల సుజాత,భాజపా సీనియర్ నాయకులు సోమశేఖర్ బీజేవైఎం అనకాపల్లి జిల్లా యువ మోర్చా కార్యదర్శి మోస రామకృష్ణ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి



**జయభేరి, గార్ల, అక్టోబర్ 28:**

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధరను పొందాలని మండల ప్రత్యేక అధికారి హరి ప్రసాద్ కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ శారద అధ్యక్షతన 15 కేంద్రాల నిర్వహకులతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి ధాన్యం తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దన్నారు.వరి ధాన్యం ఎండబెట్టి,శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ సన్న రకాలకు 2389 బోనస్ 500, దొడ్డు రకం 2369 రూపాయల చొప్పున రైతులు అమ్ముకునే విధంగా కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.రైతులకు సకాలంలో డబ్బులు అందేటట్లు అధికారులు పనిచేయాలని అన్నీ కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఏఈఓ రాజ్యలక్ష్మి, సీఈఓ సింగు వెంకటేశ్వర్లు, భీముడు, శేఖర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాడిరైతులకు మెంథా తుఫాను బారినపడకుండా తగు సూచనలు

**జయభేరి, పరవాడ:**



మొంథా తుఫాను ను దృష్టిలో పెట్టుకుని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ పరవాడ సహాయ సంచాలకులు డా.రామకృష్ణ కీర్తి పరవాడ మండలంలోని వాడచీపురుపల్లి పశు వైద్య శాల పరిధిలో ఉన్న రావాడ పంచాయితీ రైతు సేవా కేంద్రం,రేఖవానిపాలెం, గొల్లగుంట గ్రామాలలో వాడచీపురుపల్లి పశువైద్యులు డా.సురేష్ కుమార్ సిబ్బందితో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో పాడిరైతులు మొంథా తుఫాను బారినపడి నష్టపోకుండా తగిన సూచనలు,జాగ్రత్తలు వివరించారు.పాడిరైతులు, గొర్రెలు,మేకల పెంపకందారులు తమ పశువులను ఆరు బయటకు ఈ తుఫాను కాలంలో వదలకూడదని,తమ ఇంటి వద్ద లేని యెడల పశువుల కొట్టాలలో కట్టి ఉంచాలని సూచించారు. కరెంటు స్తంభాలకు,బయట చెట్లకు పశువులను కట్టి ఉంచరాదని రైతులను ఉద్దేశించి చెప్పారు.డా.రామకృష్ణ కీర్తి మాట్లాడుతూ పరవాడ మండల పరిధిలో రెండు రాపిడ్ ఏక్షన్ టీంలను ఏర్పాటు చేసామని,ఈ సిబ్బంది అత్యవసర సేవలను అందిస్తారని తెలియజేసారు.ఈ పర్యటనలో మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, అత్యవసర మందులను రైతులకు అందజేసారు. ఉన్నతిధికారుల ఆదేశాల మేరకు 50% సబ్సిడీపై పశువుల దాణా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలయిన వాడ చీపురుపల్లి,రావాడ, నాయుడుపాలెం రైతులకు అందజేస్తామని చెప్పారు.ఈ మొంథా తుఫాను కారణంగా ఏదైనా పశువులు,గొర్రెలు,మేకలు ప్రమాద వశాత్తూ మరణిస్తే వెంటనే సమీప రైతు సేవా కేంద్రంలలో లేదా పశువైద్య సిబ్బందికి సమాచారం అందించినచో ప్రభుత్వం తగు పరిహారం అందించడానికి వీలు కలుగుతుందని తెలియజేసారు.ఈ తుఫాను హెచ్చరికల పర్యటనలో పశువైద్య సహాయకులు నూకరత్నం,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తుపాన్ సహాయక శిబిరలలో కనీస సదుపాయాలు కల్పించాలి

○ సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**




పరవాడ మండలంలో ముత్యాలం పాలెం, తిక్కవాని పాలెం గ్రామాలలో ఏర్పాటుచేసిన తుఫాన్ బాధితుల సహాయక శిబిరాలను మంగళవారం ఏఐటీయూ శిబిరాలను మంగళవారం సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా సహాయక శిబిరంలో ఉన్న మత్స్యకార కార్మికులను సహాయక చర్యలు గురించి ఆరా తీశారు.

ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ సహాయక శిబిరాల్లో 11:30 గంటల వరకు కూడా కనీసం ఉప్మా కూడా సహాయక శిబిరంలో ఉన్నవారికి పెట్టలేదని అన్నారు. తిక్కవానిపాలెంశిబిరంలో కనీసం వంట కూడా చేయలేదని అన్నారు. కేవలం గ్యాస్ స్టవ్, వంట పాత్రలు మాత్రమే ఈ శిబిరంలో ఉంచారని అన్నారు. మత్స్యకారులను శిబిరాలకు తరలించిన వారికి కనీసం భోజనం,టిఫిన్, పిల్లలకి పాలు, బిస్కెట్లు ఏర్పాటు చేయాలని ముందస్తు ప్రణాళిక లేకపోవడం విచారకరమన్నారు. బాధితులను ఆదుకోవడానికి అన్ని బాధితులను ఆదుకోవడానికి భోజనం, టిఫిన్, పిల్లలకి పాలు బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని గని శెట్టి డిమాండ్ చేశారు. పేరుకు మాత్రమే సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకోవాలని చూడడం సరైనది కాదన్నారు. మత్స్యకారుల మత్స్యకారులకు 25 కేజీలు బియ్యం, పప్పు, నూనె, పంచదార వంటి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని మత్స్యకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మత్స్యకారుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని గని శెట్టి హెచ్చరించారు.

## వంగపల్లి గ్రామం నుంచి ఆర్టీసీ బస్సు వెళ్లాలని కోరారు

**జయభేరి, యాదగిరిగుట్ట:**



యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయాలని ఆ గ్రామస్తులు, బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ డిపో అస్టిసెంట్ మేనేజర్ ప్రవీణ్ కలిసి వంగపల్లి గ్రామానికి బస్సు వేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిజేపి నేతలు మాట్లాడుతూ.. వరంగల్‌హైదరాబాద్ హైవే బైపాస్ కావడంతో ఆర్టీసీ బస్సులన్నీ వంగపల్లి గ్రామంలోకి రాకుండా బైపాస్ మీదుగానే వెళ్తున్నాయని, దీంతో వంగపల్లి గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనార్థం వరంగల్ వైపు నుంచే భక్తులు కూడా వంగపల్లిలోనే దిగుతారని, అంతేకాకుండా గ్రామ పరిధిలోని ఫార్మసీ కాలేజీ, నాలుగు పరిశ్రమలు ఉండడంతో అటు విద్యార్థులు,భక్తులు, కార్మికులు,గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వంగపల్లి గ్రామం మీదుగా వరంగల్,హైదరాబాద్, యాదగిరిగుట్ట వైపు ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించిన యాదగిరిగుట్ట డిపో అస్టిసెంట్ మేనేజర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య,జిజేపి నేతలు గుంటిపల్లి సత్యం,కళ్లెం శ్రీనివాస్ గౌడ్,దొంత భరత్, సిసా వెంకటేష్ గౌడ్,ఎడపల్లి సురేష్,కానుగు నర్సింహా, పోషయ్య, ఓంకార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## హలో విద్యార్థి చలో కలెక్టరేట్

○ పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్" ముట్టడి

○ బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**జయభేరి, దేవరకొండ :**

పట్టణంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక వైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తు మరొ వైపు SC, ST, BC పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ ఇయ్యాక దాదాపు 23 నెలలు డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు పై చదులకు పోవడానికి TC లు ఇయ్యకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది అని ఆయన తెలిపారు.23 నెలలు నుంచి విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో ఉన్నాయి అని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ రాకపోవడం వల్ల, పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన చెప్పారు. విదేశీ విద్యను అభ్యసిస్తునటువంటి అంబేద్కర్ స్కాలర్ షిప్ SC ST, BC జ్యోతిరావు పూలే స్కాలర్ షిప్, మైనారిటీ విద్యార్థులకి గత మూడు సంవత్సరల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు అని ఆయన ఆరోపించారు.పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున పోరాటం ఆగదు అని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న 8150కోట్ల ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆరెస్సెస్ కార్యకలాపాలపై ఆంక్షలు..

○ సిద్ధరామయ్య ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

**జయభేరి, బేంగళూరు, అక్టోబరు 28:**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల వ్యవహారంలో కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో ఆరెస్సెస్ తదితర సంస్థల కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ నవంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.ఆరెస్సెస్ ఏర్పడి వందేళ్లయిన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు సంస్థలు, సంఘాలు తమ కార్యకలాపాల కోసం ప్రభుత్వ మైదానాలు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల ఆవరణలను వినియోగించుకోవాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి చేసింది.ఈ మేరకు అక్టోబర్ 18న కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అన్ని జిల్లాల యంత్రాంగాలను ఆదేశించింది. అయితే రాష్ట్రంలో అరెస్సెస్‌ను నిషేధించే ఉద్దేశంతో సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష

○ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**జయభేరి, పరకాల, అక్టోబర్ 28:**



మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవతల గద్దె వద్ద జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. అమ్మవార్లని గద్దెల మీదికి తీసుకవచ్చే సందర్భములో జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. త్రాగునీరు, క్లోరినేషన్ చేయుట,108 వాహనం అదుబాటులో ఉంచుట, 24*7 వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేయుటకు స్థలం, చలవ పందిళ్ళు, క్యూలైన్స్, భోజన సౌకర్యం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయటం తదితర అంశాలపై చర్చించారు. చేతి పంపులు, బోర్వెల్స్ రిపేర్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు, రోడ్ల పక్కన చెట్లను తొలిగించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడం దేవాలయ, జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు, అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటం నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ పి నారాయణ, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఈవో నాగేశ్వరరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సైగా సాయికుమార్ బాధ్యతల స్వీకరణ

**జయభేరి, గార్ల, అక్టోబర్ 28:**

గార్ల పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా సాయికుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.అ సాంఘిక కార్యక్రమాలు,జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ వీధులు నిర్వహించిన ఎస్సై రియాజ్ పాషా బదిలీపై వెళ్లారు.భద్రాద్రి కొత్తగూడెం నుంచి వచ్చిన సాయికుమార్ ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

# జనగామలో పగటి వేషగాళ్లు

○ కోతుల కట్టడికి చింపాంజీలు

**జయభేరి, వరంగల్ అక్టోబరు 28:**

కోతుల బెడద నుండి విముక్తి కోసం మున్సిపల్ అధికారులు మెదడుకు పదును పెడుతున్నారు..ఇంతకు మించిన మార్గం లేదని సరికొత్త ఆలోచనలతో కోతులను భయపెట్టి తరిమేందుకు వింత వింత వేషాలు వేయాల్సి వస్తుంది.. ఈ మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా కోతులను తరిమేసేందుకు సిబ్బందిని నియమించి వారికి చింపాంజీ వేషం వేసి పట్టణమంతా తిప్పుతున్నారు.. చింపాంజీ వేషధారణతో కోతులను తరిమేసి తాత్కాలిక ఉపశమనం పొందుతున్నారు.. మున్సిపల్ సిబ్బంది పగటి వేషాలు, చింపాంజీ వేషధారణ అక్కడ పట్టణమంతా హాట్ టాపిక్ గా మారింది.. ఇప్పటివరకు మనుషులను భయపెట్టే చింపాంజీలని మాత్రమే చూశాం.. కానీ ఇక్కడ మాత్రం కోతులను భయపెట్టేందుకు మున్సిపల్ సిబ్బంది పగటివేషాలు వేయాల్సి వచ్చింది.. చింపాంజీ మాస్కుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి మాస్కులు ధరించాల్సిన దుస్థితి ఏర్పడింది.. చింపాంజీ వేషాలు వేసుకున్న జనగామ మున్సిపల్ సిబ్బంది కోతులను పరుగులు పెట్టిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నానా తంటాలు పడుతున్నారు.జనగామ పట్టణం చుట్టూ గుట్టలు ఎక్కువగా ఉండటంతో కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. వేలాది కోతులు పట్టణ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.. ఇళ్లలోకి చొరబడి రక్కి గాయపరుస్తున్నాయి.. ఒంటరిగా తిరగలేని పరిస్థితి నెలకొంది.. ఈ నేపథ్యంలో ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.. కోతుల నుండి మా ప్రాణాలు కాపాడండి మొర్రో అని వేడుకుంటున్నారు.. వానరసేనల దాడుల నుండి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు జనగామ మున్సిపల్ శాఖ అధికారులు ఇంతకు మించిన మార్గం కనిపించలేదు.. వినూత్న ప్రయోగం సత్ఫలితాలను ఇస్తుంది.. మున్సిపల్ కమిషనర్ కు వచ్చిన ఆలోచనతో కోతులను భయపెట్టేందుకు చింపాంజీ రూపంలో సిబ్బందికి వేషాలు వేయించారు.. ప్రత్యేకంగా నిధులు వెచ్చించి చింపాంజీ మాస్క్ లు తెప్పించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ఇలా చింపాంజీ వేషాలు ధరించి కోతులను పరుగులు పెట్టిస్తున్నారు.. ఎక్కువగా కోతులు సంచరించే బతుకమ్మకుంటతో పాటు, అన్ని కాలనీలో ఇలా చింపాంజీ వేషాలు ధరించి కోతుల వెంట పడుతున్నారు.చివరకు మున్సిపల్ అధికారుల ప్రయత్నం ఫలించింది.. చింపాంజీ వేషధారణలో సిబ్బంది పరుగులు పెడుతూ.. కోతులను హడలెత్తిపోయేలా చేస్తున్నాయి.. చింపాంజీ వేషధారణలో మున్సిపల్ సిబ్బంది చేస్తున్న హావభావాలు.. చేష్టలు చూసి భయంతో కోతులు తుర్రుమని పారిపోతున్నాయి.. సిబ్బందికి వేషాలు ధరించడం కాస్త ఇబ్బందిగా ఉన్న కోతుల నుండి ప్రజలకు విముక్తి లభించడంతో అధికారులు సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు.. ఈ ఐడియా అదుర్స్ అని ప్రజలు అంటుంటే_ _ _కోతుల సమస్య పరిష్కారానికి మాకు ఇంతకు మించిన మార్గం కనిపించలేదని మున్సిపల్ అధికారులు చెప్తున్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి

○ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి


**జయభేరి, పరకాల, అక్టోబర్ 28:**



హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సొసైటీ (డైరీ) సభ్యుల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పరకాల మహిళా డైరీ గురించి పూర్తిగా అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభిస్తామని అన్నారు. చట్ట ప్రకారం, ప్రభుత్వా నిబంధనల ప్రకారం డైరీ ని ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ నిధులు రావాలంటే మన సభ్యత్వం వాటాదనం మూలధనం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మన సొసైటీకి దామర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. మెజార్టీ కుటుంబాలను మన డైరీ సొసైటీలో చేర్పించుకోవాలని, మొదట పరకాల, నడికూడా మండల కేంద్రాలలో పాలసేకరణ జరుగుతుందని, సొసైటీ మెంబర్లకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. గేదెల పెంపకం, పాల సేకరణ, దాన, పశుగ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కావున అందరూ డైరీ సొసైటీలో భాగస్వాములై, సొసైటీ పరిధిలో ఎక్కువ మహిళలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు, డిసిఐ అధికారులు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రివర్స్ పాలసీ..




○ భూముల వేలం వేస్తే తప్ప ప్రభుత్వం నడవదా?

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 28:**

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కోకాపేట నియోపొలిస్ స్థలాలను బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం వేసినప్పుడు వ్యతిరేకించారు. బావి అవసరాలకు స్థలాలు ఉంచకుండా ఇష్టం వచ్చినట్లుగా వేలం వేయడం ఏమిటని ఆదోళనలు చేశారు. హైకోర్టుకు కూడా వెళ్లారు. తాము వచ్చాక ల్యాండ్ ఆక్షన్స్ రద్దు చేస్తామని కూడా హెచ్చరించారు. కానీ సీఎంగా రేవంత్ బాధ్యతలు చేపట్టిన భూముల వేలం మరింత ఊపందుకుంది. ప్రభుత్వానికి అసరమైన నిధులు భూముల ద్వారానే వస్తాయని అనుకుంటున్నారు. తెలంగాణలో అత్యంత ఖరీదైన భూముల్ని వేలం వేయకూడదన్నది రేవంత్రెడ్డి పాలసీ.కానీ అది ప్రతిపక్ష నేతగా ఉన్నపుడే. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు అమ్ముతోందని.. ఆ భూముల్లో హైరైజ్ భవనాలకు అనుమతులు ఇచ్చి అధికార దుర్వినియోగం, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘన చేస్తోందని తీవ్రంగా విమర్శించేవారు. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్.. అంటే.. అపార్టుమెంట్లు ఎన్ని అంతస్తులు ఉండాలన్నదానిపై నియంత్రణ లేకపోవడంపైనా రేవంత్ విమర్శలు గుపపించేవారు. హైరైజ్ అపార్ట్‌మెంట్లు "పర్యావరణ వ్యవస్థ, మౌలిక సదుపాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి." అనే అభిప్రాయంతో ఉండేవారు. "3,000 చదరపు గజాల టవర్‌లో 500 కార్లు, 1,000 బైక్‌లు ఉంటాయి. ఇవన్నీ రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు ఏమవుతుంది?" అని ఓ టీవీ చానల్ తో చెప్పిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. సాధారణంగా ముఖ్యమంత్రి కాక ముందు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలపై అవగాహన ఉన్న వారు.. భూముల అమ్మకాన్ని పరిమితం చేస్తారని.. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పరిమితులు పెట్టి హైరైజ్‌లపై పరిమితులు విధిస్తారని అనుకున్నారు. కొన్నాళ్లు హైరైజ్‌లకు అనుమతులు ఇవ్వకపోవడంతో అదే జరుగుతుందని అనుకున్నారు.కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. భూముల వేలం చురుగ్గా సాగుతోంది. అత్యధిక ఫ్లోర్లు ఉన్న అపార్టుమెంట్లకు అనుమతులు ఇస్తున్నారు. రాయదుర్గంలో భూమల వేలంలో ఎకరానికి రూ. 177కోట్ల చొప్పున వచ్చాయి. గతంలో నియోపొలిస్‌లో రూ. వంద కోట్లకు అమ్ముడు అయితే రేవంత్ విమర్శలు చేశారు. కానీ ఇలా అమ్ముడు కావడం రికార్డు అని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. రాయదుర్గంలో లభించిన ఆదాయంతో తెలంగాణ ప్రభుత్వం మరింత ఉత్సాహంగా ఇతర భూమలను వేలం వేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అత్యంత ఖరీదైన భూములుగా మారిన కోకాపేట నియోపొలిస్ ప్రాంతంలో ఉన్న 25 ఎకరాలను వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వ ఖజనాకు సుమారు రూ.3,000 కోట్ల ఆదాయం సమకూర్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో గత ప్రభుత్వం రెండు దశల్లో ఇక్కడి భూములను వేలం వేసింది. అప్పట్లో రూ.5,300 కోట్లు వచ్చాయి. ఈ వేలం ఫేజ్3గా జరగనుంది. నవంబర్ మొదటి వారంలో లేదా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత HMDA నోటిఫికేషన్ జారీ చేయనుంది. అనుకున్న ప్రకారం జరిగితే, నవంబర్ చివరి వారంలో ఈవేలం ప్రక్రియ పూర్తవుతుంది. కంచ గచ్చిబౌలి ల్యాండ్స్ వేలం విషయంలో రేగిన దుమార సంగతి అందరికీ తెలుసు. మరో వైపు చాలా కొద్ది ప్రదేశంలో అత్యంత ఎత్తున నిర్మించే ఆకాశహర్మ్యాలకు గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగా అనుమతులు ఇస్తున్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ ప్రకారం, ఎకరానికి 30 నుంచి 100 నివాస యూనిట్లు మాత్రమే అనుమతించవచ్చు. మహానగరాల్లో 200 వరకు అనుమతిస్తారు. కానీ హైదరాబాద్‌లో ఏడున్నర ఎకరాల్లో 3,500 యూనిట్లు నిర్మిస్తున్నారు. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నియోపోలిస్ ప్రాంతాల్లో ఒక కిలోమీటరులో 60కి పైగా టవర్లు నిర్మిస్తున్నారు. ఇందులో వేల కొద్దీ ఫ్లాట్లు ఉంటున్నాయి. ఈ కారణంగా ట్రాఫిక్ ఉదయం, సాయంత్రం 23 కిలోమీటర్ల దూరానికి అరగంట నుంచి గంట సమయం పడుతోంది. తాగునీరు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలపై విపరీత ఒత్తిడి పెరిగిందన్న నివేదికలు ఉన్నాయి. అత్యధిక ఆదాయం వస్తోందని ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. ఇటీవలి కాలంలో హెచ్ఎండీతో పాటు, తెలంగాణ హౌసింగ్ బోర్డు ఎక్కడ ఖాళీ స్థలాలు ఉంటే అక్కడ వేలం వేసేందుకు వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.కొన్నిచోట్ల అత్యాశకుపోయి అత్యధిక ధర నిర్ణయించడంతో ఒక్క ఫ్లాట్ కూడా అమ్ముడుకాని సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రభుత్వ పథకాలు అమలు చేయాలంటే.. భూముల అమ్మకం తప్పదని.. హై రైజ్ భవనాలను ప్రోత్సహించక తప్పదని అనుకుంటున్నారు. కానీ ముఖ్యమంత్రి అధికారంలోకి రాక ముందు చెప్పిన మాటలకు.. ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలకు పొంతన లేకపోవడం ప్రజల్ని ఆశ్చర్య పరుస్తోంది.




# అక్టోబర్ 30న విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయండి

○ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 28 :**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ; రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఈ నెల 30వ తేదీన బీటెక్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఐటిఐ, పారామెడికల్, కళాశాలలు బంద్ లో భాగంగా రాష్ట్ర వ్యాప్త బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం పలు మార్లు మాట ఇచ్చి మాట తపింది పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరికాదు అని ఇప్పటికైనా ప్రభుత్వం అలోచించి విద్యార్థులకు పెడింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివ శంకర్, టౌన్ కమిటీ సభ్యులు చరణ్,బబ్లు, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయభేరి, పరకాల, అక్టోబర్ 28:**

మంగళవారం నడికూడా మండలం రామకృష్ణాపురం గ్రామంలో పౌర సరఫరాల సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2389, కామన్ రకానికి రూ.2369ధర చెల్లిస్తుందని, సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.

# శ్రీశైలం దేవస్థానం బోర్డు డైరెక్టరుగా ఎన్నికైన సందర్భంగా ఆత్మీయ సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ వాస్తవ్యులు పద్మశాలి కులభాందవులు చిలివేరు కాశీనాథ్ దేవరకొండ మాజీ సర్పంచ్, లాయర్, పద్మశాలి అన్న సత్రాల ప్రధాత శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం బోర్డు సభ్యులుగా తెలంగాణ నుండి నియమించబడిన సందర్భంగా ఈ రోజు స్థానిక శ్రీ భక్త మార్కెండేయ దేవస్థానం కార్యావర్గం అధ్యక్షులు వనం జగదీశ్వర్, కార్యదర్శి మసన మనీదీప్ ,కార్యవర్గ సభ్యులు దంపతులకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి శాలువ, మెమంటో అందజేసి సన్మానించిన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ పద్మశాలి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు చిలివేరు కాశీనాథ్ గీత దంపతులను శాలువతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పెన్షనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, సభ్యులు వనం చంద్రమౌళి, రావిరాల వీరయ్య, గంజి కృష్ణయ్య, యాశాల పాండరయ్య,మాకం చంద్రమౌళి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణం ద్వాజస్థంభనికి విరాళం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం గన్యానాయక్ తండలో నూతనంగా రూపుదిద్దుకుంటున్న ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణనికి ద్వాజస్థంభనికి మహాయజ్ఞంలో భాగంగా, పవిత్రమైన ఈ కృషికి అత్యంత ఉదారంగా 11,50,000/ దేవాలయ నిర్మాణానికి భారీ విరాళాన్ని అందించినందుకు అభినందనలు తెలియజేసినారు. వీరు చేసిన విరాళానికి అపురూపమైన దాతృత్వం, ధార్మిక చింతన, సమాజ సేవ పట్ల మీకున్న అకుంఠిత దీక్ష ఎందరికో ఆదర్శప్రాయం. శ్రీ ఆంజనేయ స్వామి వారి అనుగ్రహంతో ఈ ఆలయం దివ్యమైన శోభతో వెలుగొందడంలో మీ ఔన్నత్యం, నిస్వార్థ సేవాభావం చిరస్థాయిగా నిలిచిపోతాయి. మీ యొక్క ఈ మహత్తరమైన సహకారం ఆలయ నిర్మాణ కమిటీకి ఎంతో స్ఫూర్తిని, బలాన్ని ఇచ్చింది. ఆలయ చరిత్రలో మీ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. శ్రీ ఆంజనేయ స్వామి వారు మీకు, మీ కుటుంబ సభ్యులకు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఆలయ కమిటీ వారి కోరుకున్నారు.



## థియేటర్లలో రవితే 'జాతర' ఖాయం

'అతిథిగా వచ్చిన సూర్య గురించి ప్రత్యేకించి చెప్పాల్సిందేం లేదు. నటుడిగా ఆయనేంటో అందరికీ తెలుసు. ఇక నవీన్‌చంద్ర.. 'తను ఇలా కూడా చేస్తాడా?' అన్నంత గొప్పగా చేశాడు. ఇందులో తన పాత్ర పేరు శివుడు. తెరపై తనను చూసి షాక్ అవుతారు. శ్రీలీల నా లక్కీ హీరోయిన్. ఇందులో మాస్ క్యారెక్టర్ ఇరగదీసింది. నిర్మాత నాగవంశీ అస్సలు ఖర్చుకు వెనుకాడలేదు. భాను కచ్చితంగా మంచి దర్శకుడవుతాడు. సాంకేతికంగా అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. పేరుకు తగ్గట్టు అక్టోబర్ 1న థియేటర్లలో 'మాస్ జాతరే'.' అని అగ్ర హీరో రవితేజ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన మాస్ ఎంటైర్టైనర్ 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' అనేది ఉప శీర్షిక. శ్రీలీల కథానాయిక. భాను భోగవరపు దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. అక్టోబర్ 1న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రవితేజ మాట్లాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సూర్య మాట్లాడుతూ 'రవితేజను చూడగానే ఇరవై ఏళ్లు వెనక్కెళ్లి, ఫ్యాన్ బోయ్‌ని అయిపోయా. ఎనర్జీకి మరో రూపం ఆయన. సామాన్యుడ్ని తెరపై కింగ్‌లా చూపించే హీరో తను. ఆయన సినిమాలన్నీ అద్భుతాలే. రవితేజ 'విక్రమార్కుడు' చిత్రాన్ని కార్తీ 'చిరుతై'గా చేశాడు. తన కెరీర్‌కి అది టర్నింగ్ పాయింట్. రేపు థియేటర్లలో కచ్చితంగా రవితే 'జాతర' ఖాయం.' అని నమ్మకంగా చెప్పారు. ఇంకా శ్రీలీల, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు భాను భోగవరపు, నవీన్‌చంద్ర, డా.రాజేంద్రప్రసాద్, భీమ్స్ సిసిరోలియో, శివ నిర్వాణ, రామ్ అబ్బరాజు తదితరులు కూడా మాట్లాడారు.

## ఈ వార్తలో నిజం ఎంత?



సూపర్‌స్టార్ రజనీకాంత్ త్వరలో సినిమాలకు స్వస్తి చెప్పబోతున్నారట. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తలైవా అభిమానులకు ఇంతకు మించిన చేదువార్త మరొకటి ఉండదు. ప్రస్తుతం తమిళనాట ఈ వార్త దావానలంలా వ్యాపించింది. 'జైలర్ 2' షూటింగ్‌లో ప్రస్తుతం తలైవా బిజీగా ఉన్నారు. ఆ తర్వాత సుందర్.సి దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారాయన. ఆ సినిమా తర్వాత కమల్‌హాసన్‌తో చేసే సన్సేషనల్ మల్టీస్టారర్‌తో సినిమాలకు స్వస్తి పలకాలని రజనీకాంత్ భావిస్తున్నారట. 1975లో 'అపూర్వరాగంగళ్' సినిమా ద్వారా తెరంగేట్రం చేసిన రజనీకాంత్.. 'బిల్లా'(1980) సినిమాతో తమిళనాట సూపర్‌స్టార్‌గా అవతరించారు. 45ఏండ్లుగా తమిళనాట తిరుగులేని హీరోగా సత్తా చాటారు. ఉత్తరాదికి అమితాబ్, దక్షిణాదికి రజనీకాంత్ అనే స్థాయిలో ఆయన స్టార్‌డమ్ సాగింది. నేటికీ హీరోగా రజనీ హవా తగ్గలేదు. లైమ్‌లైట్లో ఉండగానే ఆయన రిటైర్మెంట్ వార్తలు రావడం అభిమానులకు మింగుడు పడని అంశం. మరి ఇందులో ఎంతమేర నిజం ఉంది అనేది తెలియాల్సివుంది.

## నెటింట గ్లామర్ అరాచకం..




తెలుగులో ఒక్క సినిమా చేయకుండానే విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. ఇప్పుడిప్పుడే టాలీవుడ్ ఇండస్ట్రీలో అవకాశాలు అందుకుంటున్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం అందాలతో అగ్గిరాజేస్తుంది. ఆమె మరెవరో కాదండి. దివ్య భారతి. ఈ పేరు చెప్పగానే దివంగత అందాల రాశి గుర్తొస్తుంది. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న దివ్య భారతి వేరు. తమిళ చిత్రపరిశ్రమలో మంచి క్రేజ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ.. ఇప్పుడు తెలుగులోనూ అవకాశాల కోసం వెయిట్ చేస్తుంది. తమిళనాడుకు చెందిన ఈ అమ్మడు గురించి తెలుసుకుందామా. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ హీరోగా తెరంగేట్రం చేసిన బ్యాచిలర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీ సూపర్ హిట్ కావడంతో ఈ అమ్మడు పేరు మారుమోగింది. ముఖ్యంగా ఈ సినిమాలో రొమాంటిక్ సీన్లలో రెచ్చిపోయింది. ఆ తర్వాత తమిళంలో మరోసారి జీవీ ప్రకాష్ తో జత కట్టింది. వీరిద్దరి కాంబోలో వచ్చిన రెండు సినిమాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే విజయ్ సేతుపతి నటించిన మహారాజా చిత్రంలోనూ కనిపించింది. ప్రస్తుతం తెలుగులో సుడిగాలి సుధీర్ జోడిగా గోట్ చిత్రంలో నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ జరుగుతుంది. తెలుగు, తమిళంలో సినిమాలు చేస్తున్న దివ్యభారతి.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ట్రెడిషనల్ లుక్‌లో మోడ్రన్ టచ్ ఇస్తూ గ్లామర్ ఫోజులతో అరాచకం సృష్టిస్తుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఈ ఫోటోస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

## ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం..



తెలుగు, హిందీలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. కానీ టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె చేసిన ఒక్క సినిమా అట్టర్ ప్లాప్ అయ్యింది. కానీ ఒక్కో సినిమాకు రూ. 2 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటూ అందరికి షాకిస్తుంది. తనే హీరోయిన్ మానుషి చిల్లర్. హర్యానాలోని రోహతక్‌లో పెరిగిన మానుషి చిల్లర్ చిన్నప్పటి నుంచి IAS ఆఫీసర్ కావాలనుకుంది. ఆ తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. 2017లో మిస్ వరల్డ్ విజేతగా నిలిచింది. దీంతో ఆమె కథ ఊహించని విధంగా మలుపు తిరిగింది. మిస్ వరల్డ్ తర్వాత ఆమె అక్షయ్ కుమార్ సరసన యశ్ రాజ్ నిర్మాణంలో సామ్రాట్ పృథ్వీరాజ్ (2022) తో సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఈ సినిమాకు ఆమె రూ. 1 కోటి పారితోషికం తీసుకుందని టాక్. తరువాత ఆమె బ్లాక్ బస్టర్ బడే మియాన్ చోటే మియాన్ (2024)లో నటించింది. ఈ చిత్రానికి 2 కోట్ల పారితోషికం తీసుకుంది. నివేదికల ప్రకారం 2025 నాటికి ఆమె ఆస్తులు రూ. 33 కోట్లు ఉన్నాయట. ఆమె సంపాదన సినిమాలు, మోడలింగ్ కాంట్రాక్టులు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల నుండి వస్తుంది. ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో వరుణ్ తేజ్ నటించిన ఆపరేషన్ వాలెంటైన్ చిత్రంతో అడుగు పెట్టింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్లాప్ కావడంతో మానుషికి తెలుగులో ఆశించిన స్థాయిలో క్రేజ్ రాలేదు. దీంతో ఆమెకు తెలుగులో అనుకున్నంత అవకాశాలు మాత్రం రావడం లేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది.

## 10 రోజుల్లో రూ. 55 కోట్లు.. బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న ధ్రువ్ విక్రమ్ 'బైసన్'



తమిళ అగ్ర నటుడు విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటించిన 'బైసన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఈ చిత్రం విడుదలైన 10 రోజుల్లోనే రూ.55 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు మారి సెల్వరాజ్ తెలుపుతూ.. బైసన్ రన్ ఇంకా కొనసాగుతుంది. మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు అంటూ రాసుకొచ్చాడు. ఈ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో రెండో వారంలో ఈ చిత్రానికి భారీగా స్క్రీన్స్ పెరిగాయి. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, కేరళలో థియేటర్‌లు పెరగడంతో మంచి కలెక్షన్లు రాబడుతుంది ఈ చిత్రం. ధ్రువ్ విక్రమ్, అనుపమా పరమేశ్వరన్ జోడీగా నటించిన ఈ సినిమాకు మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాను పా.రంజిత్ నీలం ప్రొడక్షన్స్, అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్, శాంతి సినిమాస్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించాయి. పశుపతి, రజిషా విజయన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**